నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

ములుగు

జయశంకర్ భూపాలపల్లి

గురువారం 5 అక్టోబర్ 2023
THURSDAY, OCTOBER 5, 2023

MULUGU
JAYASHANKAR BHUPALPALLY

పేజీలు : 12
PAGES




భూపాలపల్లి ఆర్డీవో కార్యాలయంలో ఓటరు జాబితాను ప్రదర్శిస్తున్న ఆర్డీవో రమాదేవి

# ఓటరు జాబితా రెడీ

- ప్రకటించిన జిల్లాల కలెక్టర్లు
- వెల్లడించిన అధికారులు
- నియోజకవర్గాలవారీగా వివరాలు

- భూపాలపల్లి : 2,68,028
- ములుగు : 2,20,886
- మంథని : 2,30,306

అసెంబ్లీ ఎన్నికల్లో అత్యంత కీలకమైన ఓటర్ల జాబితా సిద్ధమైంది. జిల్లా ఎన్నికల అధికారుల హోదాలో కలెక్టర్లు బుధవారం తుది జాబితాను వెల్లడించగా శాసనసభ నియోజకవర్గాలవారీగా మొత్తం ఓటర్లు, మహిళలు, పురుషులు, థర్డ్ జెండర్ ఓట్ల వివరాలు ఉన్నాయి. మండలాలు, గ్రామాలు, పోలింగ్ కేంద్రాల వారీగానూ ఈ వివరాలను పొందుపరచగా ఈ ఏడాది జనవరిలో ప్రకటించిన బాబితాతో పోలిస్తే సగటున ప్రతి నియోజకవర్గంలో 2 నుంచి 5 శాతం దాకా ఓటర్లు పెరిగారు. తుది జాబితా విడుదల కావడంతో ఎన్నికల ప్రక్రియను అధికారులు వేగవంతం చేస్తున్నారు. - వరంగల్, అక్టోబర్ 4 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)

IV




గణపురం మండలం చెల్బూర్‌లో మహిళలకు బతుకమ్మ చీరెలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

# మురిసిన ఆడబిడ్డ

## బతుకమ్మ కానుక అందించిన సీఎం కేసీఆర్

- ములుగు, జయశంకర్ జిల్లాల్లో చీరెల పంపిణీ
- గణపురం, రేగొండలో మహిళలకు అందజేసిన ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి
- గోవిందరావుపేటలో పాల్గొన్న జడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి
- వనదేవతలకు మొదటి చీరె సమర్పణ
- హాజరైన ప్రజా ప్రతినిధులు, అధికారులు
- సారెలు చూసి సంబురపడిన మహిళలు

-లోపలి పేజీల్లో

తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగ సందర్భంగా ఆడబిడ్డలకు సర్కారు సారె అందించింది. రాష్ట్ర అవతరణ అనంతరం ప్రతి బతుకమ్మ పండుగకు సీఎం కేసీఆర్ ప్రభుత్వం మహిళలకు రంగురంగుల చీరెలు వివిధ డిజైన్లలో ఉచితంగా అందజేస్తున్నది. ఇందులో భాగంగా బుధవారం ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో ఆడబిడ్డలకు అధికారులు ప్రజా ప్రతినిధులు చీరెలు అందజేశారు. గణపురం, రేగొండ మండలాల్లో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, కాటారంలో జడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణి చీరెలు పంపిణీ చేసి లాంఛనంగా ప్రారంభించారు. ములుగులోని గట్టమ్మ, మేడారం సమ్మక్క-సారలమ్మకు జడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి మొదటి చీరెను తల్లులకు సమర్పించారు. గోవిందరావుపేట మండలకేంద్రంలో లబ్ధిదారులకు చీరెలు అందజేశారు.

- నమస్తే నెట్‌వర్క్



మేడారం సమ్మక్క గద్దె వద్ద తల్లికి మొదటి సారె సమర్పిస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి

## ప్రజలే నా బలం బలగం

- సంక్షేమమే రేపటి విజయానికి చిహ్నం
- అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రభుత్వ విద్య
- మనసున్న మహారాజు సీఎం కేసీఆర్
- పట్టణాలకు దీటుగా పల్లెల అభివృద్ధి
- ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి
- రేగొండ మండలంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

8

## చెట్లపొదల్లో పసికందు

- శిశువును వదిలించుకున్న పేగుబంధం
- కాపాడిన పోలీసులు.. స్థానిక ప్రభుత్వ దవాఖానలో చికిత్స

IV

# ఏడు అంతస్తుల్లో జనరల్ వార్డులు



- మధ్య పేజీలో

- బేస్‌మెంట్ ఫ్లోర్ సహా 24 అంతస్తులతో హాస్పిటల్ బ్లాక్ డిజైన్
- గ్రౌండ్, ఫస్ట్ ఫ్లోర్‌లో ఎమర్జెన్సీ డిపార్ట్‌మెంట్, శాంపిల్ కలెక్షన్, ఎంఆర్ఐ, సీటీ స్కాన్, ఆల్ట్రాసౌండ్, ఎక్స్‌రే రూమ్స్, ఫార్మసీ
- సెకండ్, థర్డ్, ఫోర్త్ ఫ్లోర్లలో ఐసీయూలు, ఐసొలేషన్ గదులు, హెచ్‌డీయూలు, డెమో రూమ్స్, ఆర్ఐసీయూలు, ఓటీ కాంప్లెక్స్
- సెంట్రల్ లాబొరేటరీ, బ్లడ్ బ్యాంకుకు 15వ ఫ్లోర్..
- 16, 17 అంతస్తుల్లో ఫ్యాకల్టీ రూమ్స్, స్టాఫ్ ఫెసిలిటీస్
- రెసిడెంట్ డాక్టర్స్ అకామిడేషన్‌కు 18వ అంతస్తు...
- 19వ ఫ్లోర్‌లో పారామెడికల్ సైన్సెస్ ఇనిస్టిట్యూట్
- 20, 21, 22 అంతస్తుల్లో హాస్టళ్లు.. 23వ ఫ్లోర్‌లో 420 సీట్ల కెపాసిటీ లెక్చర్ హాల్
- అత్యాధునిక వసతులతో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్